శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


కదిరిలోని ఖాద్రీ ఆలయంలో మత్స్యవతార అలంకారం


దాడితోటలో స్వర్ణ కవచ అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి


కదిరిలోని చౌడేశ్వరి ఆలయంలో రాజరాజేశ్వరిదేవి అలంకారం


కదిరిలోని వాసవీమాత అలయంలో బాలత్రిపుర సుందరి దేవి అలంకారం


కదిరిలో మహాలక్ష్మీ దేవీ అలంకరణలో మల్లాలమ్మ అమ్మవారు

కదిరి టౌన్: కదిరి పట్టణంలో దశరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం రాత్రి ఖాద్రీశుడు శ్రీమత్స్యావతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మరకత మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకారం,చౌడేశ్వరి దేవి ఆలయంలో రాజరాజేశ్వరి దేవి అలంకారం, వాసవీ మాత ఆలయంలో బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

కదిరి అర్బన్: మండలంలోని కుమ్మవాండ్లపల్లిలో వెలసిన మల్లాలమ్మ అమ్మవారు సోమవారం మహలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. **తనకల్లు:** స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవ రాత్రుల సందర్భంగా సోమవారం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ధర్మవరం అర్బన్: దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో అమ్మవారి మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఆలయాలకు తరలివెళ్లి పూజలు చేశారు.

దేవీశరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం

బత్తలపల్లి: బత్తలపల్లిలో సోమవారం దేవీశరన్నవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. బత్తలపల్లిలో ఫ్రెండ్స్ లెవన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత కమిటీ సభ్యులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. లలితా త్రిపుర సందరీ సమేత ఓంకారేశ్వర ఆలయంలో బాలాత్రిపుర సుందరీదేవీగా, బళ్లారి దుర్గమ్మ, కొల్లాపురమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు అందుకున్నారు. రామాపురంలో దేవీ భాగవతం చదవనున్నారు. కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, జక్కంపూటి వెంకటేశ్వరచౌదరి, జొన్నగడ్డల రంగానాయుడు, నరిశెట్టి లక్ష్మానాయుడు, జాంపుల వేణు, కొమ్మినేని వెంకటేష్, మండల సతీష్, జాంపుల అజయ్‌కుమార్ చౌదరి, అవుల పురుషోత్తంరెడ్డి, చిట్టి, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలోని పలు ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సోమవారం జరుపుకున్నారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం, దాడితోటలోని పెద్దమ్మ ఆలయంలో భక్తులు జరుపు కున్నారు. పెద్దమ్మ తల్లిని స్వర్ణ కవచ అలంకారం (బంగారు రంగు చీర)లో అలంకరించారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జానకంపల్లిలో పెద్దమ్మ ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అదే గ్రామంలో ఎర్రగూడి వంశీయుల ఆధ్వర్యంలో ఎల్లమ్మకు పూజలు నిర్వహించారు.


పుట్టపర్తి: దుర్గమ్మ అలంకారంలో దర్శనమిస్తున్న జానకంపల్లి ఎల్లమ్మ


బత్తలపల్లిలో బాలాత్రిపుర సుందరీదేవి అలంకరణ


తనకల్లులో అలంకరణలో అమ్మవారు


ధర్మవరం అర్బన్: రాజరాజేశ్వరిదేవి అలంకరణలో లక్ష్మీచెన్నకేశవస్వామి


ధర్మవరం అర్బన్: దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు


ధర్మవరం అర్బన్: అలంకరణలో దుర్గానగర్ ముత్యాలమ్మస్వామి


ధర్మవరం అర్బన్: మత్స్యావతారంలో శ్రీనివాసనగర్ వేంకటేశ్వరస్వామి

మొక్కలు నాటి దత్తత తీసుకోండి


కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు బొకే అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్


కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఏపీ ఎన్జీఓ సంఘం ఉద్యోగులు

• కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి అర్బన్: జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటి అవి చెట్టుగా ఎదిగేవరకూ దత్తత తీసుకోవాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో అటవీశాఖ అధికారులు కలెక్టర్ శ్యాంప్రసాద్, జేసీ అభిషేక్‌కుమార్‌ను కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, పౌరులు కోటి మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఇప్పటికే వన విభాగం ఆధ్వర్యంలో 15 లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచామన్నారు. అక్టోబర్ 2న ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ జిల్లా అధికారి చక్రపాణి, ఇన్‌చార్జ్ డీఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీఓ సువర్ణ ఫారెస్ట్ అధికారులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను ఎస్పీ సతీష్‌కుమార్ కలెక్టరేట్‌లో సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు విషయాలపై చర్చించారు.

ఏపీ ఎన్జీఓలు..

పుట్టపర్తి టౌన్: నూతన కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకొన్న శ్యాంప్రసాద్‌ను ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ సంఘం సభ్యులు సోమవారం మార్యద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. కలెక్టర్‌ను కలసిన వారిలో ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు లింగా రామ్మోహన్, నాయకులు వేణుగోపాల్, పెన్షనర్ల సంఘం వైస్ చైర్మన్ రామప్ప, నాయకులు రవీంద్రారెడ్డి, శంకర్‌రావు, గఫూర్, దేవేంద్ర, బాబా, సూరి, ఫిరోజ్, రామాంజనమ్మ, పరిమళ, ఇందిర, మానస, షబ్బీర్, శ్రీరామ్‌నాయక్ తదితరులున్నారు.

ఏఎస్ఐలుగా...

పుట్టపర్తి టౌన్: 1993–95 పోలీస్ బ్యాచ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. వారంతా సోమవారం పోలీస్ కార్యాలయంలో తన చాంబర్‌లో ఎస్పీ సతీష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


గాండ్లపెంట: వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి


తనకల్లులో మాట్లాడుతున్న సీడీపీఓ వెంకటలక్ష్మమ్మ

తనకల్లు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సీడీపీఓ వెంకటలక్ష్మమ్మ సూచించారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో సోమవారం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతకలు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామానాయక్, ఎంఈఓ లలితమ్మ, వైద్యాధికారి లోకేశ్వర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మహేశ్వర మారుతి అన్నారు. మండలంలోని గొడ్డువెలగల గ్రామంలో సోమవారం 'స్వస్థ్ నారీ శ శక్త్ అభియాన్ కింద ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు డిప్యూటీ హెచ్ఈఓ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్లు ఉపేంద్రారెడ్డి, విజయకుమారి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, వరలక్ష్మి, తబస్సుమ్, అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షం వచ్చిందంటే చాలు అవస్థలే

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రి ఎస్సీ కాలనీలో వర్షం వచ్చిందంటే చాలు.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలనీలో సుమారు 1000 మంది పైగా నివసిస్తున్నారు. కానీ నేటికీ వీధిరోడ్లు, డ్రైనేజీలు లేవు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వీధులన్నీ వర్షం నీటితో నిండిపోయాయి. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచింది. ఆదివారం సాయంత్రం కురిసిన మోస్తరు వర్షానికే నీరు నిల్వ ఉండి, ఇళ్లల్లోకి చేరుతోంది. రోజుల తరబడి నిలిచిపోవడంతో అపరిశుభ్రత నెలకొని, దోమల బెడద అధికమవుతోందని కాలనీవాసులు అంటున్నారు. అధికారులకు వెంటనే స్పందించి ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.


పోట్లమర్రి ఎస్సీ కాలనీలో నిలిచిన వర్షపునీరు

కౌన్సిల్ సమావేశం వాయిదా

కదిరి: అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఈ నెల 23న నిర్వహించ తలపెట్టిన కదిరి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈ నెల 29కి వాయిదా వేసినట్లు కమిషనర్ కిరణ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులతో పాటు అధికారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

వృద్ధురాలి అదృశ్యం


వృద్ధురాలు సావిత్రి (ఫైల్)

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పూజారి సావిత్రి (80) సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్ల వద్ద వెతికారు. ఆచూకీ లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.

'వ్యాపారులకు నోటీసులివ్వండి'

కదిరి అర్బన్: రోడ్డు పక్కన వ్యర్థాలు వేస్తున్న వ్యాపారులను గుర్తించి నోటీసులివ్వాలని పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీఓ పోలప్ప ఆదేశించారు. సోమవారం మొటుకుపల్లిలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డు పక్కన వేస్తున్న హోటల్ యజమానులకు నోటీసులివ్వాలన్నారు. అనంతరం ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను పరిశీలించారు.

'ఆర్డీటీ సేవలు అవసరం'

కదిరి అర్బన్: ఆర్డీటీ సేవలు తమకు అవసరమని సోమవారం కుమ్మరవాండ్లపల్లి ప్రజలు సర్పంచ్ శాంతాబాయ్ ఆధ్వర్యంలో పంచాయతీ తీర్మానం చేసి ఆర్డీటీ సీఓ హరినాథ్‌కు అందజేశారు. గ్రామీణులకు ఆర్డీటీ ఎన్నో సేవా కార్యాక్రమాలు చేస్తోందని, ఆ సేవా కార్యక్రమాలు కొనసాగేందుకు ఆర్డీటీకి కేంద్రం ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్‌ను రెన్యువల్ చేయాలని అందులో కోరారు.

రీయింబర్స్‌మెంట్ బకాయి విడుదల చేయాలి


ధర్మవరంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలను బంద్ చేయిస్తున్న పీఎస్‌యూ రాష్ట్ర నాయకులు

ధర్మవరం: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి వెంటనే విడుదల చేయాలని పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలను పీఎస్‌యూ ఆధ్వర్యంలో బంద్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంస్థలు ప్రారంభమై నాలుగునెలలు పూర్తయినా డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్ల అకాడమిక్ షెడ్యూల్ విడుదల చేయకపోవడం దారుణమన్నారు. నిరసనలో పీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నంద కిశోర్, ఉమాకాంత్‌రెడ్డి, గుణవరణ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాండ్లపల్లిలో చోరీ

కనగానపల్లి: మండలంలోని గుడివాండ్లపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన నరసింహులు ఆదివారం రాత్రి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలసి గ్రామ సమీపంలోని తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళ ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగులగొట్టి అందులో ఉన్న రూ.30 వేల నగదు, 2 తులాల బంగారు ఆభరణాన్ని ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూసుకున్న నరసింహులు, వెంటనే కనగానపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

నల్లచెరువు: మండల కేంద్రంలో సీతారాముల పూర్వ ఆలయ పునర్నిర్మాణానికి నల్లచెరువుకు చెందిన పెద్ద మౌలాలి, తాటిచెర్ల ముస్తఫా రూ.1,54,000 విరాళమిచ్చారు. దాతలను కమిటీ సభ్యులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో దశరథనాయుడు,మురళి, కెసి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీల విజేతలకు సన్మానం


ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

పుట్టపర్తి అర్బన్: సౌత్‌జోన్ ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, హాకీ పోటీల్లో పాల్గొని సత్తా చాటిన పుట్టపర్తి మండలం జగరాజుపల్లి మంగళకర విద్యార్థులను సోమవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఫుట్‌బాల్‌లో బాబు, చిన్నా, జగదీష్, యూసేఫ్, అరవింద్, వాలీబాల్‌లో సాయికుమార్, దివ్యశ్రీ, కబడ్డీలో ధరణి, రగ్బీలో భరత్‌కుమార్, హ్యాండ్‌బాల్‌లో శ్రీనాథ్, హాకీలో సాయి దినేష్ రాణించారన్నారు. వారికి ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల మేనేజింగ్ ట్రస్టీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్, ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, ఏఓ జయచంద్రారెడ్డి, పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపర్చండి


ఎంపీడీఓ నరసింహనాయుడుకు వినతి పత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బత్తలపల్లి: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారులను కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహనాయుడు, ఈఓఆర్డీ క్రిష్టప్పను కలిసి వినతిపత్రం అందించారు. ఎస్సీ సెల్ వింగ్ అధ్యక్షుడు, పోట్లమర్రి సర్పంచు అక్కిం దామోదర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కె.చైతన్య రెడ్డి, వాల్మీకి సంఘం రాయలసీమ ఇన్‌చార్జ్ బోయ సాంబశివ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు చిన్న గుంతలు ఏర్పడి, అందులో నీరు నిల్వ ఉంటోందన్నారు. దోమల బెడద అధికమైందన్నారు. దసరా సెలవుల కారణంగా పిల్లలందరూ ఇంటి వద్దనే ఉంటున్నారని, అనారోగ్యం బారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాల్మీకి సంఘం నాయకులు అజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కిం ముసలప్ప, దాసరి సూరీ, వెంకటగారిపల్లి వెంకటరాముడు, ఓబుళాపురం బండి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

యశోద పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు


మాట్లాడుతున్న యశోద పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున

ధర్మవరం: పట్టణంలోని యశోద పాఠశాలలో సోమవారం వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ నేతృత్వంలో వార్షిక క్రీడా కార్యక్రమంలో వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు చేసిన పిరమిడ్స్, డ్రిల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సొమ్ము రికవరీ చేయండి

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండల కేంద్రంలో పొదుపు మహిళా సంఘం సంతోషిమాతా మహిళా సంఘం సభ్యుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలని ఆ సంఘం సభ్యులు ఎస్పీ సతీష్‌కుమార్‌ను కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కావేదిక కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం పోలీస్ కార్యాలయ ఆవరణంలో వారు మాట్లాడుతూ సంతోషిమాత సంఘం అధ్యక్షురాలు కోమల తమ సంఘానికి చెందిన రూ.8 లక్షలు సొంత ఖాతాకు మళ్లించుకుందన్నారు. న్యాయం కోసం వెళ్లిన సీపీఎం నాయకులపై కూడా దాడులు చేశారన్నారు. ఎస్పీ స్పందించి సొమ్ము రికవరీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో అశ్వని, మునీరా, శంతమ్మ, జయంతి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ


సునీత

గాండ్లపెంట: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎఫ్ఏసీ) సి.సునిత సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన వెంకట్రామిరెడ్డి పదోన్నతిపై వెళ్లడంతో డిప్యూటీ ఎంపీడీఓగా ఉన్న సునీతకు అధికారులు బాధ్యతలు అప్పగించారు.

ముదిగుబ్బ ఎంపీడీఓగా శకుంతల


శకుంతల

ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల ఎంపీడీఓగా శకుంతల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లచెరువులో డిప్యూ టీ ఎంపీడీఓగా విధులను నిర్వహిస్తున్న ఈమె ప దో న్నతిపై ముదిగుబ్బకు వచ్చారు.

మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం


తాడిమర్రిలో పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

తాడిమర్రి: ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం పాలాభిషేకం చేశారు. జీఎస్టీ తగ్గింపును పురస్కరించుకొని మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మరవపల్లి వన్నూర్‌రెడ్డి, నార్శింపల్లి కృష్ణమనాయుడు, నిడిగల్లు రామాంజనేయులు, బిల్లే చంద్ర, ఎస్పీ పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని ప్రశ్నించినందుకే దాడి


పోలీస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండల కేంద్రంలో వెలుగు సిబ్బంది అవినీతిపై ప్రశ్నించినందుకే సీపీఎం నాయకులపై దాడులు చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. సీపీఎం నాయకులపై దాడులు జరిగి వారం రోజులు కావస్తున్నా వారిపై స్థానిక పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీకి వినతిపత్రం అందించారు. ఎస్పీ సతీష్‌కుమార్ స్పందించి సీసీ రవీంద్ర, అతని అనుచరుడు నాగరాజుపై వెంటనే కేసు నమోదు చేయాలని బుక్కపట్నం పోలీసులను ఆదేశించినట్లు రామకృష్ణ తెలిపారు.

అర్హులైన రైతులకు పట్టాలివ్వండి

ఎన్‌పీకుంట: మండలంలోని 14 పంచాయతీల్లో అర్హులైన సాగు రైతుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవేంద్రనాయక్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సాగు రైతులు పట్టాలకు నోచుకోవట్లేదన్నారు. అలాగే మండలంలో నిరుపేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రమణ, సహాయ కార్యదర్శి లాలూసాబ్, జిల్లా నాయకుడు సూర్యనారాయణరెడ్డి మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఆదిలక్ష్మమ్మ, బీబీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన 'విజిలెన్స్' సభ్యులు

కదిరి అర్బన్: జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను సోమవారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్‌నాయక్, గంగులయ్య, శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.

రైతులకు సరిపడా యూరియా అందిస్తాం

బత్తలపల్లి: యూరియా కోసం ఎవరూ ఆందోళన చెందొద్దని, సరిపడా సరఫరా చేస్తామని ఏఓ ఓబిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అప్పరాచెరువు రైతు సేవ కేంద్రంలో పలు గ్రామాల రైతులకు రైతు సేవ కేంద్రం సిబ్బందితో కలిసి బీజేపీ నాయకులు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, వీహెచ్ఏ సత్యనారాయణ, నాయకులు ఆకులేటి వీరనారప్ప, సత్యనారాయణరెడ్డి, వరిమడుగు వీరారెడ్డి, కర్రు రమణారెడ్డి, ముసుగు రామచంద్ర పాల్గొన్నారు.